తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
జ్రా. జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
18 మే 2026
పేజీలు - 8

# రంగసాయిపేట వాటర్ ట్యాంకులో నీళ్ల దోపిడీ!

- ప్రైవేటు ట్యాంకర్ ద్వారా వాటర్ తరలింపు
- రోజుకు 5 నుంచి 10 వేలు సంపాదిస్తున్న పరిస్థితి
- ఏండ్ల తరబడిగా కొనసాగుతున్న దందా
- పట్టించుకోని అధికారులు
- నీళ్ళ దోపిడీ ఆపాలంటున్న ప్రజలు

**వరంగల్ బ్యూరో, మే 17 (జనం సాక్షి) : వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా ప్రజలకు అందాల్సిన నీళ్ళు పక్కదారి పడుతున్నాయి. ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా జలదోపిడి నిరంతరం జరుగుతుంది. అయినా కూడా సంబంధిత అధికారులు సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఇది నిరంతరం కొనసాగుతుంది.**





వరంగల్ నగరంలోని రంగసాయిపేట వాటర్ ట్యాంక్ లో ఈ పరిస్థితి నెలకొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం రంగసాయిపేట వాటర్ ట్యాంక్ లో మొత్తం మున్సిపాలిటీకి సంబంధించిన 4 వాటర్ ట్యాంకర్లు పనిచేస్తుండగా ఇందులో 1 చెట్లకు నీళ్లు పోయడానికి, 1 పబ్లిక్కు నీళ్లు అందించడానికి, మరో రెండు టెండర్ ద్వారా ట్యాంకర్లు పనిచేస్తున్నాయి. ఈ రెండింటిలో ఒకటి ప్రస్తుతం పని చేయకుండా ఉంది. అయితే ఈ నాలుగు ట్రాక్టర్ల పరిస్థితి ఇలా ఉండగా ఎలాంటి అనుమతి లేకుండా ఒక ప్రైవేటు ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా అక్రమంగా నీళ్ల సరఫరా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ ట్యాంకరు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు యదేచ్ఛగా వాటర్ ట్యాంక్ నుండి నీటిని పట్టుకెళ్ళి బయట గృహ నిర్మాణవాసులకు, ఫంక్షన్స్ కు, ప్రవేట్ అపార్ట్మెంట్ వాసులకు అమ్ముకుంటున్నట్లు సమాచారం. రోజు ఈ ట్యాంకర్ ద్వారా 5000 నుంచి 10000 రూపాయలు సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది. రంగసాయిపేట వాటర్ ట్యాంక్ లో పనిచేస్తున్న కొందరు వ్యక్తులు ఇలాంటి అక్రమ ట్యాంకర్లను పెట్టి డ్రైవర్లను పెట్టి ఈ దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఏళ్ల తరబడి ఇది కొనసాగుతోంది. ఈ జలదోపిడి సంగతి సంబంధిత అధికారులకు తెలుసా? తెలవదా? ఒకవేళ తెలిసినా తెలవనట్టు చూసి చూడనట్టు ఉంటున్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. అసలు ప్రైవేటు ట్యాంకరు వాటర్ ట్యాంక్ లకి ఎలా వస్తుంది. మున్సిపాలిటీకి ఏ ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఇలా ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీళ్లను ఎలా తీసుకెళ్తారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నీళ్ల దోపిడీ ఆపాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిన తర్వాత అడిగే వారు లేకుండా పోవడంతో ఇక ఇలాంటి నీళ్ల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయినట్టు తెలుస్తుంది. వాటర్ ట్యాంకులో సెక్యూరిటీ కార్డు లేకపోవడం, వాటర్ ట్యాంక్ నుంచి వాటర్ తీసుకొని వెళ్లే ప్రతి ట్రాక్టరు డీటెయిల్స్ బుక్ లో రాసుకునే పరిస్థితి లేకపోవడం వల్ల ఇలా ప్రైవేటు ట్యాంకర్ల దోపిడి ఇష్టారాజ్యంగా జరుగుతుంది. ఇదే పరిస్థితి నగరంలోని ఉన్న అన్ని వాటర్ ట్యాంకుల వద్ద కూడా జరుగుతుందా అనే అనుమానం కూడా కలుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్ ట్యాంక్ లో జరుగుతున్న జలదోపిడి అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి నీళ్ల దోపిడీకి పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదే విషయమై వివరాలు తెలుసుకునేందుకు సంబంధిత డి ఈ , ఏ ఈ లకుఫోన్ చేయగా కాల్ లిఫ్ట్ చేయలేదు.



## అంతర్జాతీయ క్యాండీ లైట్ మెమోరియల్ ర్యాలీ

**మహబూబాబాద్, మే 17(జనం సాక్షి):** స్థానిక మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ నుండి నెహ్రూ సెంటర్ వరకు క్యాండిల్స్ తో మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ తో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడానికి మరియు వారి పట్ల అవగాహన పెంచడానికి ఈ ర్యాలీని ప్రతి సంవత్సరం అంతర్జాతీయ క్యాండీ లైట్ మెమోరియల్ ప్రతి మే మూడవ ఆదివారం నాడు నిర్వహించబడుతుంది. అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ కారణంగా మరణించిన లక్షలాదిమందికి నివాళులు అర్పించడం జరుగుతుంది. హెచ్ఐవితో బాధపడుతున్న వారికి మద్దతుగా నిలవడం వారి పట్ల సమాజంలో ఉన్న వివక్షతను మరియు అపోహను తొలగించడానికి ఐక్యతను తెలుపడానికి ఈ ర్యాలీని నిర్వహించడం జరుగుతుంది. అలాగే ప్రజలలో అవగాహన పెంచి హెచ్ఐవి నివారణ మరియు చికిత్స గురించి సమాచారం అందించడం ర్యాలీలో తెలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ నాయక్ ,దిశా సి.ఎస్. ఓ సారయ్య, ఐ సి టి సి కౌన్సిలర్ కుసుమ రమేష్, ఎల్ ఏ సి ప్లస్ స్టాఫ్ నర్స్ జ్యోతి, మేనేజర్ రమేష్, సరస్వతి, గౌతమి, మానస మరియు సర్వోదయ టీం మరియు చైల్డ్ ఫండ్ ఎన్జీవో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం

- చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్ అమలు చేస్తాం
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**మంచిర్యాల ప్రతినిధి, మే 17 (జనంసాక్షి) :** ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాలజిల్లా కేంద్రంలోని హమాలీవాడ పోచమ్మ గుడి ప్రాంతంలో శనివారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పర్యవేక్షణలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపీఎస్, ఏసీపీ ఆర్.ప్రకాష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి అక్రమరవాణా,నిల్వ, సరఫరాపై ప్రత్యేక నిఘా,నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అనుమానాస్పద ప్రాంతాలు,ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ కాలనీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉన్నప్పుడు డయల్-100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు.నేరాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... గతంలో రాత్రివేళల్లో పోలీసులు మిగతా 5లో..

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా సాగాలి

- వరి ధాన్యం కొనుగోళ్లలో వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**లక్ష్మణచందా, మే 17 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఆదివారం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, లక్ష్మణచందా మండలంలోని రాచాపూర్, సోన్ మండలం బొప్పారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రిజిస్టర్లను పరిశీలించారు. అన్ని రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలన్నారు. ధాన్యం నిర్ణీత తేమ శాతానికి రాగానే తూకం వేసి, లారీల ద్వారా గోదాములకు తరలించాలన్నారు. తూకం వేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రాల్లో నిలువ ఉండకూడదని పేర్కొన్నారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం నారాయణరెడ్డి నీ లిజనం సాక్షి లక్ష్మణ చందాలి వివరణ కోరగా లక్ష్మణ చందాలో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేస్తామని, ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు ఒక లక్ష 80 వేల గన్ని బస్తాలను ఆయా సెంటర్లకు చేరుకోగా 90,714 బస్తాలను మరియు 90 లారీల వరకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మిగతా ధాన్యాన్ని కూడా వెంట వెంటనే కేంద్రంలో నిల్వ ఉంచకుండా లారీల ద్వారా మిగతా 5లో..

# 40 రోజుల కార్యచరణను విజయవంతం చేయండి



**హనుమకొండ ప్రతినిధి మే 17 (జనం సాక్షి)** :పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విద్యా , సంస్థగత నిర్మాణం , జెండా ఆవిష్కరణల కోసం మాదిగ పల్లెల్లోకి ప్రతి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు వెళ్లి అక్కడి మాదిగ యువతను చైతన్యం చేసే విధంగా ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ జాతీయ మాజీ పోలీటు బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ అన్నారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ డి కన్వెన్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జిల్లా నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొడ్డు దయాకర్ మాదిగ , గౌరవ అతిథిగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగలు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లు పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా వారిని చైతన్యం చేయడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా గోటు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమం ఈనెల 25 నుండి మొదలుకొని జూలై 25 వరకు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొడ్డు దయాకర్ మాదిగ విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్న అన్ని మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు నూతన కమిటీల నిర్మాణం జరిగిందని అలాగే ఎక్కడైతే గ్రామాలలో నూతన కమిటీలు నిర్మాణం జరగలేదు అక్కడ ఎంఆర్పిఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు నిర్మాణం చేసి అలాగే ఎక్కడైతే గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మాణం జరగలేదో అక్కడ నూతన గద్దెనిర్మాణాలు చేసి ఏదైతే మాదిగలకు పండుగ దినోత్సవం అయినా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 తోని 32వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరిపించి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కరాటే గ్రేడింగ్ టెస్ట్‌లో బ్లాక్ బెల్ట్



**బచ్చన్నపేట మే 17 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో బ్లాక్ బెల్ట్ ఐదుగురు విద్యార్థులు సాధించినట్లు రోష్ట్ర డెన్ ఉచిత శిక్షణ ద్వారా కరాటే మాస్టర్ విక్రమ్ వేద కరాటే అకాడమీ ద్వారా కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఆయన విలేకరులతో మండల కేంద్రంలో గత మూడు సవత్సరాల నుండి శిక్షణ తీసుకున్న విద్యార్థులు హనుమకొండలోని వరల్డ్ పూనా కో శ షాటోకాణ కరాటే రాష్ట్ర అధ్యక్షులు వి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన బెస్ట్ గ్రేడింగ్ టెస్టులో జనగామ నుండి నుండి 13 మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించగా అందులో బచ్చన్నపేట నుండి అయిదుగురు, లింగాల గణపురం నుండి ఒకరు జనగామ నుండి ఏలూ రు ఉన్నారని తెలిపారు. ఇందులో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు అమ్మాయిలు మొదటి బ్లాక్ బెల్ట్ సాధించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ప్రశంసించారు.

# ముదిరాజ్ కులస్తులను బిసిఎలో చేర్చవద్దు

### గుంటి సంజీవ నర్సంపేట గంగపుత్ర సంఘం అధ్యక్షులు



**నర్సంపేట మే 17 !జనం సాక్షి)** నర్సంపేట గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను తెలంగాణ ప్రభుత్వం బీసీ ఏలో కలపడానికి చేస్తున్న ప్రయత్నలను తీవ్రంగా వ్యతిరేకించారు. బీసీ ఏ లో ఉన్న కులాలు వెనుకబడి ఉన్నారని ఉపాధి లేక జీవనోపాధి కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంపన్న వర్గానికి చెందిన ముదిరాజులను కలపడం వలన మాకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం చేస్తుంది ప్రయత్నాలు మానుకోవాలని బీసీ ఏ కులస్తులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్, జీజుల సాగర్, బయ్య నారాయణ, పూస ఏకాంబరం, మేదరబోయిన సత్యనారాయణ, అంకాల సాంబయ్య, మల్లికార్జున్,మైస కుమార్ స్వామి,మేదరబోయిన శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, సందిరి దుర్గా స్వామి, కాపరబోయిన రమేష్, అంకాల సురేష్, అంబటి రవి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడుగా బొడ్డు గంగన్న



**కడెం: మే 16 (జనం సాక్షి)** కడెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడుగా నచ్చన్ ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న నూతనంగా శనివారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గంగన్న మాట్లాడుతూ... తనపై ఎంతో నమ్మకంతో పార్టీకి చేసిన సేవల్ని, గ్రామానికి,గ్రామ ప్రజలకు మండల ప్రజలకు చేసిన సేవల్ని గుర్తించి మండల అధ్యక్షుడిగా నియమించి తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చిన డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే తమపై విశ్వాసం ఉంచిన పార్టీ పెద్దలకు, నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినందుకు బాధ్యతలను గౌరవంగా స్వీకరిస్తూ పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి మరింత తన వంతు తోడ్పడుతానని అన్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగన్నకి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దగ్ధమైన పామాయిల్ తోట

**పర్వతగిరి:మే 17 (జనం సాక్షి)**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం శివారు నూనావత్ బికు కు చెందిన నాలుగు ఎకరాల పామాయిల్ తోట పూర్తిగా దగ్ధం అయ్యింది. వివరాల్లోకి వెళితే రాయపర్తి మండలం సూర్య తండా కు చెందిన రైతు బికు కు పర్వతగిరి మండలం అన్నారం శివారులో పామాయిల్ తోట ఉంది. ఆదివారం మధ్యాహ్నం అన్నారం గ్రామానికి చెందిన రైతు గొడుగు సారయ్యకు చెందిన మొక్కజొన్న చేన్లో ఏర్పడినటువంటి మంటలు వేగంగా సుమారు రెండు కిలోమీటర్ల మేర వ్యాపించాయి. వేగంగా వ్యాపించిన మంటలతో పామాయిల్ తోటలోని 215 చెట్లు డ్రిప్ పైపులు మరియు స్టార్టర్ మోటర్లతో సహా బిందు సేద్యం పరికరాలు అగ్నికి ఆహుతయ్యాయి.ఈ ఘటనతో రైతుకు సుమారు ఐదు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వపరంగా ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు నూనావత్ బికు ప్రభుత్వాన్ని కోరారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

### సర్పంచ్ యమున



**పెద్దవంగర మే 17(జనం సాక్షి )** క్రీడలతో మానస ఉల్లాసం ఉంటుందని సర్పంచ్ యమున అన్నారు ఆదివారం మండలంలో రెడ్డి కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత క్రీడలలో ముందుకు రావాలని, ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామంలో క్రీడా సదుపాయాల అభివృద్ధికి గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబానికి బుడిగే సతీష్ గౌడ్ రూ, 5000 ఆర్థిక సహాయం

**గూడూరు,మే17(జనంసాక్షి):** బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆధైర్య పడవద్దని, మేమున్నామంటూ బాధిత కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించిన కాంగ్రెస్ నాయకులు .. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తంగళ్లపల్లి వెంకన్న ఇటీవల గుండె పోటుతో మృతి చెందాగా,ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తామున్నామంటూ భరోసాను కల్పించి,పార్టీలకు అతీతంగా ఎవరికి ఆపద వచ్చినా.. తనవంతు సాయం అందిస్తూ ఆదుకుంటున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడిగె సతీష్‌గౌడ్.తంగళ్లపల్లి వెంకన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆత్మకు శాంతి కలగాలని,కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు.అనంతరం బుడిగే సతీష్ వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించి మరోమారు తన మానవత్వాన్ని చాటుకున్నారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారు చిట్టే వెంకన్న,జమ్ముల హేమలత రెడ్డి,సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్,బీరం శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ చంటి స్వామి, అర్రెమ్ వీరస్వామి పరామర్శించి,మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, నాయకులు భూపతి శ్రీనివాస్,కారింగుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు, ఎలమందల శ్రీనివాస్,పాపాని శ్రీనివాస్,తంగళ్ళపల్లి సునీల్,పొన్నం వెంకన్న,చాంద్ పాషా,పంజరబోయిన శ్రీను, తంగళ్ళపల్లి కృష్ణ,రాజేష్,బుర్ర జోగయ్య, రాంప్రసాద్,తంగళ్ళపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు అంటేనే అభివృద్ధి

### మండల అధ్యక్షులు బడితల రాజయ్య

### ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్



**మల్హార్, మే17 (జనంసాక్షి)** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హయాంలోనే మంథనిలో అసలైన నియంత పాలన సాగిందని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ విమర్శించారు. మల్హార్ రావు మండలం రుద్రారంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య ఆద్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అంటేనే అభివృద్ధి అని అన్నారు.బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పుట్ట మధూకర్ పాలనలో దళితులు, బీసీలపై తీవ్ర దాడులు జరిగాయని మండిపడ్డారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కేవలం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ద్వారానే సాధ్యమని, అందుకే ప్రజలు ఆయన ప్రజాస్వామ్య పాలనకు పట్టం కట్టారని దండు రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ సర్పంచ్ చంద్రగిరి సంపత్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చేరడం ఆందోళనకరం

### సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17(జనంసాక్షి ):**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈరోజు జరుగుతున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా విజయోత్సవంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడీడు పిల్లలు మూడింట రెండో వంతు ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నా, మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడగలిగినప్పుడే ప్రభుత్వ పాఠశాలల మునగడ సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం పది, ఇంటర్ లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిత, అడిషనల్ కలెక్టర్ యువరాజ్ మరమట్, డి ఈ ఓ లలిత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, అలీ బిన్ అహమ్మద్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జీవిత బీమా ఏజెంట్ సమైక్య 1964 . రెండవ కార్యవర్గ సభ ఘనంగా నిర్వహించారు



**నర్సంపేట మే 17 ( జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలోని ఎల్ఐసి ఆఫీసులో నిర్వహించిన రెండవ కార్యవర్గం. సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ అధ్యక్షులు రాజలింగం. అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ గౌడ్ . హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెంట్లు సమస్యలు తెలుసుకొని వాటి గురించి పరిష్కరిస్తామని. హామీ ఇచ్చారు. అలాగే జూన్ 17 18 వ తారీకులలో జరిగే ఆలిండియా జనరల్ బాడీ మీటింగ్ కి నర్సంపేట బ్రాంచ్ నుండి వందమంది ఏజెంట్లకు తగ్గకుండా రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది దానికి బ్రాంచ్ అధ్యక్షులు రాకరాజలింగం . వస్తామని తెలిపారు . ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ వెంకట్ నారాయణ . గౌరవ అధ్యక్షులు బి శ్రీహరి. జి మోహన్ రెడ్డి . కార్యదర్శి ఈ సోమయ్య . ట్రెజరర్ కే బాలు. ఏజెంట్ నాయకులు ఎండి హుస్సేన్ . డి కిరణ్ . కే సుగుణాకర్ . డిఎస్ పవన్ . కే నిత్యానందం . 100 మంది ఏజెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మెపా వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా ఉప్పరి నెహంత్ కుమార్

- విద్యావంతులు, యువకులు మెపాలో భాగస్వామ్యం కావాలి
- మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



**చెన్నారావుపేట, మే 17 ( జనం సాక్షి):** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ఉప్పరి నెహంత్ కుమార్ ముదిరాజ్ ను నియమిస్తూ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యావంతులు, యువకులు మెపాలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ కాగ్నిజెంట్ లో ఉద్యోగం చేస్తున్న నెహంత్ కుమార్ లాంటి యువత ముదిరాజ్ జాతి సేవకులుగా ముందుకు రావడం అభినందనియం అన్నారు. అనంతరం నెహంత్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నాకు వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సంకెళ్ళ శ్రీధర్ ముదిరాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ సమాజం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మే 17, (జనంసాక్షి)**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, నమ్నూర్, దొనబండ, లక్షెట్టిపేట మండలం గుల్లకోట లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, అనంతరం మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బకు గురికాకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రజలతో మాట్లాడి ఆసుపత్రిలో కల్పించిన సౌకర్యాలు, అందిస్తున్న వైద్యసేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ,మే 17, (జనంసాక్షి)**విద్యార్థులు కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాలు - విద్య విజయోత్సవ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు పైతరగతులలో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని, కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులు ఈ విజయమే అంతిమం అనుకోకూడదు అని, భవిష్యత్తులో మరింత కృషి చేస్తూ ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలని తెలిపారు. అనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో 91.4 శాతం, 2024-25 లో 96.54 శాతం, 2025-26 లో 97.20 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడ్పాటుతో సాధ్యమైందని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 1 లక్ష 27 వేలు ఉండగా 2025- 26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 5000 పెరిగి 1 లక్ష 32 వేలుగా నమోదు అయిందని, తద్వారా 3.75 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయనడానికి విద్యార్థుల సంఖ్య, ఉత్తమ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాల విద్యార్థులను సన్మానించి ప్రభుత్వం ప్రకటించిన ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రము, జ్ఞాపికలను అందజేశారు. అమ్మకు అక్షరమాల(ఉల్లాస్) కార్యక్రమంలో విశేషంగా సేవలు అందించిన వాలంటీర్లకు, రాష్ట్రస్థాయిలో కళా వైభవం, హస్త కళలలో జిల్లా నుండి పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.ప్రభుత్వ. స్థానిక సంస్థల పాఠశాలల్లో 10వ తరగతిలో లసెట్టి శ్వేత (582), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్, జాడి ఆంజనేయ ప్రసాద్ (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలమడుగు, కట్ల సాకేత (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ సాధించారని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల విభాగంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో మెండు అమూల్య (992) ఎం.పి.సి., తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల, కొమ్మల స్వతంత్ర (992) ఎం.పి.సి.,, తెలంగాణ మోడల్ స్కూల్ కాసిపేట, నక్క ఊర్వశి (991) బై.పి.సి., కేజీబీవీ మంచిర్యాల, అలిపి రెడ్డి వైశాలి (966), తెలంగాణ మోడల్ స్కూల్- మంచిర్యాల, పాల్త్య స్రవంతి (986), కేజీబీవీ-తాండూర్, ఎం పి హెచ్ డబ్ల్యు విభాగం సాధించారని తెలిపారు.ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో గుడిమల్ల శ్రీ వర్షిని, 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్నాద్ - అండర్ 17-వాలీబాల్ లో జాతీయస్థాయి, గాలి పెల్లి అను, 9వ తరగతి,, తెలంగాణ మోడల్ స్కూల్ మందమర్రి, అండర్ 17 ఫుట్ బాల్ జాతీయస్థాయి, కారు విష్ణు 8వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల బెల్లంపల్లి ,అండర్ 14 సాఫ్ట్ బాల్, జాతీయస్థాయిలో ఫలితాలు సాధించారని తెలిపారు.

